ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07.12.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా ఈరోజు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సాయుధ దళాల సేవలను కొనియాడారు.
2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్ లో పర్యటిస్తారు. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 1500 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు.
3. రద్దైన విమానాల టికెట్ల కోసం డబ్బులు చెల్లించిన ప్రయాణికులకు వారి టికెట్ చార్జీలను ఈ రాత్రి 8 గంటల్లోగా చెల్లించాలని ఇండిగో సంస్థను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.
4. ఉత్తర గోవాలో జరిగిన ప్రాణనష్టం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ.రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

----------------------------

## ARMED FORCES FLAG DAY

దేశవ్యాప్తంగా ఈరోజు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సాయుధ దళాల సేవలను ఉప రాష్ట్రపతి సీపీ. రాదాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గుర్తు చేశారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి తన ఒక నెల వేతనాన్ని అందజేస్తున్నట్లు ఉప రాష్ట్రపతి ప్రకటించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల సైనికులకు, అమరులకు వారి కుటుంబాలకు కృతజ్ఞత తెలియజేసేందుకు పతాక దినోత్సవ నిధికి విరాళాలు అందజేయాలని కోరారు.

అసమాన ధైర్య సాహసాలతో సాయుధ దళాల సైనికులు దేశాన్ని కాపాడుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. దేశాన్ని బలోపేతం చేయడంలో సాయుధ దళాలు క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నాయని ప్రధానమంత్రి వివరించారు. పతాక దినోత్సవ నిధికి ప్రజలు పెద్ద ఎత్తున విరాళాలను అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

సాయుధ దళాల ధైర్యం దేశాన్ని కాపాడుతుందని సామాజిక మాధ్యమ పోస్టులో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. సాయుధ దళాల నిస్వార్థ సేవ దేశ ప్రజలకు వారు ఎప్పటికీ తీర్చుకోలేని రుణాన్ని గుర్తు చేస్తుందని, సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వాలని రాజ్ నాథ్ సింగ్ కోరారు. అమరవీరులను, దేశంలోని యూనిఫాంలో ఉన్న వ్యక్తులను గౌరవించడానికి 1949 నుండి డిసెంబర్ 7వ తేదీని సాయుధ దళాల పతాక దినోత్సవంగా పాటిస్తున్నారు.

**NSD**

-------------------------

**GUJARAT - AMIT SHAH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్ లో పర్యటిస్తారు. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 1500 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పాల్గొంటారు. ఎనిమిది వందల ఎనభై ఒక్క EWS గృహాల ప్రారంభోత్సవం, సరస్సులు , ఉద్యానవనాలు సహ్ కీలక పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో సహ్ మొత్తం యాభై ఎనిమిది అభివృద్ధి పనులను జాతికి అంకితం చేస్తారు. గోటాలో మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం. కొత్తగా నియమితులైన వంద మంది అసిస్టెంట్ ఫైర్‌మెన్‌లకు నియామక పత్రాలను అందిస్తారు. UP గవర్నర్ ఆనందిబెన్ పటేల్ జీవితం ఆధారంగా రూపొందించబడిన చునౌతియా ముఝే పసంద్ హై పుస్తకం గుజరాతీ ఎడిషన్ ప్రారంభోత్సవానికి షా హాజరవుతారు.

**NSD**

-------------------------

**INDIGO - REFUND**

రద్దైన విమానాల టికెట్ల కోసం డబ్బుల చెల్లించిన ప్రయాణికులకు వారి టికెట్ చార్జీలను ఈ రాత్రి 8 గంటల లోగా తిరిగి చెల్లించాలని ఇండిగో సంస్థను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దేశ వ్యాప్తంగా ఇండిగో సంస్థకు చెందిన విమానాలు పెద్ద ఎత్తున రద్దైన నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికుల సమస్యలను తీర్చేందుకు ఒక సహకార యంత్రాంగాన్ని ఎర్పాటు చేయాలని ఇండిగో సంస్థకు ఆదేశాలు ఇచ్చింది.

**NSD**

-------------------------

**DGCA-INDIGO-NOTICE**

ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగించిన విమాన అంతరాయాలపై 24 గంటల్లో వివరణలు కోరుతూ ఇండిగో CEO పీటర్ ఎల్బర్స్, మేనేజర్ ఇసిడ్రో లకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ DGCA షో-కాజ్ నోటీసులు జారీ చేసింది. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిట్ FDTL నిబంధనల ప్రకారం సవరించిన అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడంలో ఎయిర్‌లైన్ విఫలమవడమే ఈ గందరగోళానికి కారణమని రెగ్యులేటర్ పేర్కొంది.

పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, సీనియర్ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. సమస్యల పరిష్కారానికి ఎల్బర్స్‌తో సమావేశం నిర్వహించారు. వరుసగా ఐదవ రోజు ప్రయాణికుల ఇబ్బందులు కొనసాగుతుండడంతో కేంద్రం ఛార్జీల పరిమితులను విధించడం, తక్షణ వాపసులను ఆదేశించడం, విమాన ఆలస్యాలకు నియంత్రణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం ద్వారా సంక్షోభాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంది. ఎయిర్‌లైన్ నిన్న కూడా 800 కి పైగా విమానాలను రద్దు చేసింది.

**NSD**

-------------------------

**RAILWAYS SPECIAL TRAINS**

రైల్వే శాఖ వచ్చే రెండు రోజుల పాటు 89 ప్రత్యేక రైలు సేవలను అందించనున్నట్లు ప్రకటించింది. శీతాకాలంలో విమానాల రద్దు నేపథ్యంలో వివిధ జోన్లలో ఈ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి నుండి షాలిమార్, సికింద్రాబాద్ నుండి చెన్నై ఎగ్మోర్, హైదరాబాద్ నుండి ముంబై కి మూడు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. సెంట్రల్ రైల్వేలో, పూణే నుండి బెంగళూరు, పూణే నుండి ఢిల్లీ, ముంబై నుండి ఢిల్లీ వంటి వివిధ మార్గాల్లో 14 ప్రత్యేక రైళ్ల సేవలను ప్రకటించారు. పశ్చిమ రైల్వేలో భివానీ నుండి ముంబై, ముంబై నుండి షకుర్‌బస్తీతో సహా అనేక మార్గాల్లో ఏడు ప్రత్యేక రైళ్లను నడుపుతారు.

**NSD**

-------------------------

**FUR. REV. FIRE-GOA NIGHT CLUB**

గోవాలో నిన్న రాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాద మృతుల సంఖ్య 25కు చేరింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు గాయపడ్డారు. మృతులలో ఎక్కువ మంది క్లబ్ సిబ్బంది. నలుగురు పర్యాటకులు కూడా ఈ దుర్ఘటనలో మరణించారు. సిలిండర్ పేలుడు కారణంగా మంటలు చెలరేగాయని అనుమానిస్తున్నారు.

చాలా మంది బాధితులు ఊపిరాడక మరణించారని సంఘటనా స్థలాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ చెప్పారు. క్లబ్ అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించకుండా పనిచేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు.

**BYTE – GOA CM**

గోవా డీజీపీ అలోక్ కుమార్ మాట్లాడుతూ... పోలీసు బృందాలు, అగ్నిమాపక దళం అంబులెన్స్ లు సంఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపులో తీసుకొచ్చి, మృతదేహాలను వెలికితీశాయని అన్నారు.

**BYTE – GOA DGP**

**NSD**

-------------------------

**PREZ – PM –GOA**

ఉత్తర గోవాలో జరిగిన ప్రాణనష్టం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ.రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాలు బలాన్ని పొందాలని సామాజిక మాధ్యమ పోస్టులో రాష్ట్రపతి ఆకాంక్షించారు.

విషాదంలో ఉన్న కుటుంబాలకు ఉప రాష్ట్రపతి సానుభూతి తెలిపారు. అగ్నిప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం పట్ల విచారం వ్యక్తం చేశారు.

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి గురించే ఆలోచిస్తున్నట్టు ప్రధాన మంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పరిస్థితి గురించి గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్‌తో  ప్రధాన మంత్రి మాట్లాడారు. ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుండి మృతుల బంధువులకు 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని ప్రధాన మంత్రి ప్రకటించారు. గాయపడిన వారికి 50 వేల రూపాయలు ఇస్తామని ప్రధాన మంత్రి తెలిపారు.

**NSD**

-------------------------

**GOA-CONDOLENCES**

గోవాలోని అర్పోరాలో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం పట్ల హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్థానిక యంత్రాంగం రక్షణ, సహాయ కార్యకలాపాలను నిర్వహిస్తోందని, బాధితులకు అవసరమైన సంరక్షణను అందిస్తోందని అమిత్ షా హామీ ఇచ్చారు.

అగ్ని ప్రమాదం కారణంగా ప్రాణాలు కోల్పోవడం పట్ల తాను తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

ఈ విషాదంలో ప్రభావితమైన వారందరికీ దేవుడు ధైర్యం, బలాన్ని ప్రసాదించాలని ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఆకాంక్షించారు.

**NSD**

-------------------------

**BSF Shoots Down**

పంజాబ్‌లోని సరిహద్దు భద్రతా దళం సరిహద్దు వెంబడి వేగవంతంగా నిర్వహించిన ఆపరేషన్లలో మూడు పాకిస్తానీ డ్రోన్‌లను కూల్చివేసింది. ఈ చర్యల సమయంలో రెండు ప్యాకెట్ల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బిఎస్ఎఫ్ పంజాబ్ బలగాలు ఒక పత్రికా ప్రకటనలో తెలిపాయి. నిన్న జరిగిన ఒక ఆపరేషన్‌లో, ఫిరోజ్‌పూర్‌లోని సంకాత్రా గ్రామం సమీపంలోని వ్యవసాయ భూమిని శోధించిన బీఎస్ ఎఫ్ బలగాలు 1.173 కిలోగ్రాముల బరువున్న ఒక ప్యాకెట్ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నాయి. తరువాత వారు పచారియన్ గ్రామం సమీపంలోని డిజెఐ మావిక్ 3 క్లాసిక్ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**NSD**

-------------------------

**SANJIO DP-1**
**07.12.2025**
**PM-ARMED FORCES FLAG DAY**

On Armed Forces Flag Day, Prime Minister Narendra Modi today said that the nation expresses its deepest gratitude to the brave men and women who protect the country with unwavering courage. In a social media post, Mr Modi said that their discipline, resolve, and indomitable spirit safeguard the people and strengthen the nation. He added that their commitment stands as a powerful example of duty, discipline, and devotion. On this occasion, Mr Modi also encouraged everyone to contribute to the Armed Forces Flag Day Fund. **<<<>>>**

**SAKLEN/1054**

**SINGHAL DP-1**

**07.12.2025**
**VP- ARMED FORCES FLAG DAY**

On the occasion of Armed Forces Flag Day, Vice-President C P Radhakrishnan today contributed his full one-month salary to the Armed Forces Flag Day Fund. In a social media post, the Vice-President also appealed to all citizens to collectively express their gratitude towards the nation’s soldiers, martyrs, and their families by voluntarily contributing to the Armed Forces Flag Day Fund.

**<><>ISHANI/SAKLEN/1053 HRS**

**SANJIO DP-1**
**07.12.2025**
**VP-GOA**

Vice-President C P Radhakrishna has expressed condolences to the families who have lost their loved ones in Arpora, Goa. In a social media post, the Vice-President said that he is deeply saddened by the loss of lives in the tragic fire incident. Mr Radhakrishnan said that his thoughts and prayers are with the bereaved families in this moment of immense sorrow. He also prayed for the speedy recovery of all those injured.

**<><> RISHU/ 1044 HRS**

**TRIPTI MP-1**
**07.12.2025**
**RAJNATH-ARMED FORCES FLAG DAY**

Defence Minister Rajnath Singh saluted the valour and sacrifices of Indian Armed Forces on the occasion of On Armed Forces Flag Day today. In a social media post, the Defence Minister said, Forces' courage safeguards the nation, and their selfless service reminds countrymen of a debt that they can never repay. Mr Singh has urged everyone to contribute generously to the Armed Forces Flag Day Fund. The Minister added that this support honours the dedication of Armed Forces and strengthens them.

Since 1949, 7th December is observed as the Armed Forces Flag Day to honour the martyrs and the men in uniform of the nation.

**<><>RISHU/0810**

**TRIPTI** **MP-I**

**08.12.2025**

**FUR. REV. FIRE-GOA NIGHT CLUB**

**In Goa, at least 25 people, mostly staff members of a nightclub and 4 tourists in Arpora, died after a massive fire late last night.** The blaze was suspected to be triggered by a cylinder blast. Fire and Emergency Services and police teams rushed to the spot and brought the situation under control. **Six persons have been injured.**

Chief Minister Pramod Sawant, who visited the site, said most victims died due to suffocation, and the club had been operating without mandatory fire safety compliance. He warned of strict action against those responsible, including officials who cleared permissions without proper checks.

Goa DGP Alok Kumar said, Police teams, fire brigade and ambulances were rushed to the spot. He said, the fire is now under control, and all the bodies have been recovered. The DGP said, police will investigate the cause of this incident, and take action based on the findings.

CB/ **MAHESH CHOPADE/PANAJI/MAIL/0807**

**TRIPTI** **MP-1**

**07.12.2025**

**PREZ PM-GOA**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi have expressed grief at the loss of lives in North Goa. In a social media post, President Murmu conveyed her condolences and hoped that the bereaved families find strength during this difficult time. The President also prayed for the speedy recovery of the injured.

Prime Minister Narendra Modi has called the mishap deeply saddening. In a social media post, the Prime Minister said that his thoughts are with those who lost their loved ones. Mr Modi also hoped that those injured recover at the earliest. Prime Minister also spoke to Goa Chief Minister Dr. Pramod Sawant about the situation and said, the State Government is providing all possible assistance to those affected.

The Prime Minister has announced an ex-gratia of 2 lakh rupees will be given to the next of kin of deceased from Prime Minister's National Relief Fund. Prime Minister added that the injured would be given 50 thousand rupees.

**<><> RISHU/0727**

**SANJIO** **MP-1**
**07.12.2025**

**GOA-CONDOLENCES**

Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh and Health Minister Jagat Prakash Nadda have also conveyed their condolences at the loss of lives in Arpora, Goa. In a social media post, Mr Shah assured that local administration is carrying out rescue and relief operations and providing the necessary care to the affected.

Furthermore, Defence Minister Rajnath Singh in a social media post said that he is deeply anguished by the loss of lives due to the fire tragedy.

Health Minister Jagat Prakash Nadda hoped that God grant courage and strength to all those impacted by this tragedy. All the Ministers also prayed for the speedy recovery of the injured.

**<><> RISHU/ 1041 HRS**

**TRIPTI** **MP-1**
**07.12.2025**
**RAILWAYS SPECIAL TRAINS**

The Railways has announced 89 Special Train Services for next two days across multiple zones, starting yesterday. The special trains have been announced in the wake of widespread flight cancellation and additional rush during the winter season. The move is aimed at supporting smooth travel and ensuring adequate connectivity amid rising demand for rail travel. In Central Railway, 14 special trains services have been announced on various routes including Pune to Bengaluru, Pune to Delhi, and Mumbai to Delhi. In Western Railway, seven special trains have been announced on several routes including, Bhiwani to Mumbai and Mumbai to Shakurbasti. Similarly, South Central Railway is operating three special trains routes like Cherlapalli to Shalimar, Secunderabad to Chennai Egmore, and Hyderabad to Mumbai.

**<><>RISHU/BHANU/0750HRS**

**DGCA**

The Directorate General of Civil Aviation (DGCA) has issued a show-cause notices to IndiGo CEO Pieter Elbers and Accountable Manager Isidro Porqueras seeking explanations within 24 hours on the massive flight disruptions that caused severe inconvenience and distress to passengers. The regulator attributed the chaos to the airline's failure to make adequate arrangements for the revised requirements under the approved Flight Duty Time Limit (FDTL) norms. The notice said, large-scale operational failures indicated significant lapses in planning, oversight and resource management.

The Railways has started operating 89 Special Train Services in next three days across multiple zones from yesterday.

**Amit Shah**

Union Home and Cooperation Minister Amit Shah will inaugurate and lay the foundation stone for various development works worth over 1500 crore rupees of Ahmedabad Municipal Corporation today. These projects are related to housing, infrastructure and public amenity. Chief Minister Bhupendra Patel will also be present during the day-long series of events. A Report:

**[V/C- APARNA KHUNT-34 SECS ]**

***"The Union Home and Cooperation Minister will dedicate a total of fifty-eight development works which include the inauguration of eight hundred eighty-one EWS houses, Key urban infrastructure projects including Lakes and garden. The Minister will also perform the groundbreaking ceremony for the Mini Sports Complex in Gota. The Minister will also hand over appointment letters to nearly one hundred newly appointed assistant firemen of the A M C. Mr. Shah will also attend the launch of the Gujarati edition of the book Chunautiya mujhe pasand hai, which is based on the life of UP Governor Anandiben Patel. APARNA KHUNT, AKASHVANI NEWS, AHMEDABAD***

**BSF**

The Border Security Force in Punjab has shot down three Pakistani drones in a series of quick and well-planned operations along the border. The BSF Punjab Frontier said in a press release that it recovered two packets of heroin during these actions. In one operation yesterday, on intelligence input about a possible drop, troops searched farmland near Sankatra village in Ferozepur and seized one packet of heroin weighing 1.173 kilograms. They later seized a DJI Mavic 3 Classic drone near Pachharian village. In another operation, BSF teams recovered a DJI Mavic 3 Pro drone from a field near Roranwala Kalan village in Amritsar. The BSF believes this drone came down due to technical countermeasures used along the border.